




# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శుక్రవారం 13-10-2023 | సంపుటి : 06 | సంచిక : 42 | పేజీలు : 8 | వెల : రూ 3-00


## కడుతున్నవి ఇళ్లు కాదు.. ఊళ్లు: సీఎం జగన్



కాకినాడ: రెండేళ్లలోనే పేదల సొంతి ంటి కలను నెరవేర్చినట్లు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి పేర్కొన్నారు. 31 లక్షల కుటుంబా లకు ఇళ్ల స్థలాలను కేటాయించామని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల జగనన్న కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 80 శాతం ఇళ్లు పూర్తిచేశామని తెలి పారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో గురువారం జగనన్న కాలనీలో ఇళ్లను ముఖ్యమంత్రి ప్రారంభిం చారు.అనంతరం జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహన్ని ఆవిష్కరిం చిన సీఎం జగన్.. సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. కడుతున్నవి ఇళ్లు కాదు.. ఊళు అనిచెప్పడానికి గర్వపడుతున్నాన న్నారు. రాష్ట్రంలో 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇప్పటికే 7 లక్షల 40 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచే శామని, రాష్ట్ర వ్యాప్తంగా మరో 14.33 లక్షల ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని చెప్పారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. సామర్లకో లేఅవుట్‌లో వెయ్యికి పైగా ఇళ్ల నిర్మా ణం పూర్తయ్యిందని, లక్షల విలువ చేసే ఆస్తిని అక్క చెల్లెమ్మల చేతులో పెడుతున్నామని పేర్కొన్నారు. పేదలకు మంచి చేసే అవకాశం దేవును తనకు ఇచ్చినట్లు సీఎం తెలి పారు. నవరత్నాల్లోని ప్రతి పథకాన్ని బాధ్యతతో అమలు చేస్తున్నామని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో 35కు పైగా పథకాలు అమల వుతున్నాయని, పేదవాడి బతుకులు మార్చాలన్న తాపత్రయంతో ప్రభు త్వం పనిచేస్తోందని తెలిపారు.' గత ప్రభుత్వం ఏనాడూ పేదల మీద కనికరం చూపలేదని సీఎం విమర్శిం చారు. పేదలకు మంచి జరగకుండా అడుగడుగునా అడ్డుపడ్డారని మండిపడ్డారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా చంద్రబాబు కోర్టులకు వెళ్లారని దుయ్యట్టారు. వేలకోట్లు ఖర్చు చేసి పేదల ఇంటి కలను సాకారం చేస్తున్నామని.. పేద అక్కచెల్లెమ్మలకు శాశ్వత చిరునామా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.

## స్కిల్ డెవలప్‌మెంట్‌అక్రమ కేసులో లోకేష్‌కు
# హైకోర్టులో భారీ ఊరట

అమరావతి, అక్టోబర్12( :స్కిల్ డెవలప్‌మెంట్‌అక్రమ కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఇవాళ ఉదయం నుంచి హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరగ్గా మధ్యాహ్నానికి లోకేష్‌పై ఉన్న స్కిల్ కేసును హైకోర్టు క్లోజ్ చేసింది. దీంతో లోకేష్‌కు బిగ్ రిలీఫ్ దక్కినట్టయ్యింది. లోకేష్‌ను స్కిల్ కేసులోనిందితుడిగా తాము చేర్చలేదని సీఐడీ చెప్పింది. ముద్దా యిగా చూపని కారణంగా ఆయన్ను అరెస్ట్ చేయబోమని కోర్టుకు సీఐడీ తెలిపింది. ఒకవేళ ఈ కేసులో నిందితుడిగా చేరిస్తే 41-ఏ కింద నోటీసులు ఇస్తామని న్యాయస్థానానికి సీఐడీ అధికారులు వెల్లడించారు. ఈ కేసులో లోకేష్‌ను ఇవాళ్టి వరకూ లోకేష్‌ను మేము నిందితులుగా ఎఫ్ఐఆర్‌లో చేర్చలేదని హైకోర్టుకు సీఐడీ వివరించింది. హైకోర్టు తీర్పుతో టీడీపీ శ్రేణులు ఆనందంలో మునిగితేలుతున్నాయి. ప్రభుత్వం కక్షపూరితంగా, అక్రమంగా కేసులు బనాయించవచ్చు కానీ..




న్యాయస్థానాల్లో న్యాయమే జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు చెబుతున్నారు. ఇది సీఎం వైఎస్ జగన్‌కు దిమ్మతిరిగే షాకేనని టీడీపీ శ్రేణులు చెప్పుకుం టున్నాయి. త్వరలోనే అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో కూడా శుభవార్త రావాలని.. టీడీపీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఒక్క లోకేష్ విషయంలోనే కాదు.. టీడీపీ అధినేత చంద్రబాబుకు

## ఏపీని అభివృద్ధి చేయడమే చంద్రబాబు నేరమా?: భువనేశ్వరి

అమరావతి: చంద్రబాబు ఏం తప్పు చేశారని జైల్లో పెట్టారనే ఆవేదన ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో ఉందని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసినందుకా చంద్రబాబు అరెస్టు? అని ప్రశ్నించారు. ప్రజలు ఆనందంగా ఉండాలి, ఉన్నతంగా జీవించాలని తపించినందుకా అని నిలదీశారు. అదే నేరమైతే ఇక ప్రజలకు దిక్కెవరని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినందుకే చంద్రబాబును జైల్లో పెట్టారా? అని నారా బ్రాహ్మణి ఆవేదన వ్యక్తం చేశారు. "ఫైబర్‌నెట్, స్కిల్ ప్రాజెక్టులు ప్రజల కోసం తలపెట్టారు. ప్రజోపయోగ పనులనే నేరాలంటున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై నిలదీసినందుకు అంగళ్లు కేసు పెట్టారు. చంద్రబాబుపై కేసులు చూస్తుంటే అభివృద్ధి చేసినందుకే జైల్లో పెట్టినట్టుంది. సీఎంగా చేసిన ప్రజోపయోగ పనులే తప్పు అనేలా రాజకీయం దిగజారింది. ప్రజాస్వామ్యం ఎంత ప్రమాదంలో ఉందో అంతా గ్రహించాలి" అని బ్రాహ్మణి ట్వీట్ చేశారు.



## పాలస్తీనాపై మా విధానం స్పష్టంగా ఉంది..
## సంక్షోభం వేళ భారత్ కీలక వ్యాఖ్యలు



దిల్లీ: ఇజ్రాయెల్ - హమాస్ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ కీలక వ్యాఖ్యలు చేసింది. పాలస్తీనా స్వతంత్ర దేశంగా గుర్తింపు పొందడాన్ని భారత్ సమర్థిస్తుందని తెలిపింది. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి గురువారం పాలస్తీనాపై భారత్ వైఖరిని స్పష్టం చేశారు. "ఇజ్రాయెల్ - పాలస్తీనా విషయంలో భారత్ వైఖరి చాలా కాలంగా స్థిరంగా ఉంది. ఇజ్రాయెల్‌తో శాంతియుతంగా చర్చలు జరిపి.. గుర్తిం పు పొందిన సరిహద్దుల్లో నివసిస్తూ.. సార్వభౌమాధికారం, పూర్తి స్వతంత్రతతో వ్యవహరించే పాలస్తీనా ఏర్పాటును భారత్ ఎల్లప్పుడూ సమర్థిస్తుంది. ఇందుకోసం పాలస్తీనా, ఇజ్రాయెల్‌లు నేరుగా సంప్రదింపులు జరపాలని భారత్ ఆశిస్తోంది"అని బాగ్చీ తెలిపారు.ఇజ్రాయెల్, గాజాలో మానవతా పరిస్థితులపై స్పందిస్తూ.. ఇరు వర్గాలు అంతర్జాతీయ మానవతా చట్టాలను పాటించాలన్నారు. అదే సమయంలో ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్‌కు భారత్ ఆయుధపరంగా సాయం అందిస్తోందా? అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు .. ప్రస్తుతం ఆ దేశంలో ఉన్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంపైనే దృష్టి సారించినట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్రం ఆపరేషన్ అజయ్ ను ప్రకటించింది.

# ఫార్మర్ ఈ-కెవైసి రేపటికి వంద శాతం పూర్తి కావాలి

### మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం అర్జీలను
### బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలి
### జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



కర్నూలు, అక్టోబరు, 12 : ఫార్మర్ ఈ-కెవైసి రేపటికి వంద శాతం పూర్తి చేయడంతో పాటు మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మండల స్థాయి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు రెవెన్యూ తదితర అంశాలపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి ఫార్మర్ ఈ-కెవైసి పెండింగ్ ఉన్న గ్రామాలను విఆర్‌ఓలతో ఫార్మర్ అథెంటికేషన్ రేపు మధ్యాహ్నం నాటికి పూర్తి చేయాలన్నారు. అదే విధంగా శనగ విత్తనాలను సబ్సిడీతో రైతులకు అందిస్తున్నందున అవసరమున్న రైతులు తమ ఆధార్ కార్డుతో రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకొని నగదు చేయించినట్లుయితే ఏపి సీడ్స్ ద్వారా సదరు విత్తనాలు రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేయడం జరుగుతుందని, సదరు విత్తనాలను రైతు మొబైల్ ఫోన్ కు వచ్చే ఓటిపి ద్వారా వారికి అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అబాడి సర్వేకు సంబంధించి పెండింగ్ ఉన్న గ్రామాలు త్వరితగతిన గ్రౌండ్ ట్రుథింగ్ పూర్తి చేయడంతో పాటు గ్రౌండ్ వ్యాలిడేషన్ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రీసర్వే కు సంబంధించి ఇంకా 5707 సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాల్సి ఉందని, అందులో సి.బెలగల్, ఉయ్యాలవాడ మండలాలు కాస్త వెనుకంజలో ఉన్నాయని సదరు గ్రామాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఫేజ్-3లో పెండింగ్ ఉన్న మండలాల గ్రౌండ్ ట్రుథింగ్ తో ఎల్పిఎం జనరేషన్ కూడా పూర్తి చేయాలన్నారు.జగన్నకు చెబుదాంకు సంబంధించి మండల/డివిజన్ స్థాయిలో అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, అన్ని మండల తహాశీల్దార్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా పరిష్కరించిన అర్జీలకు సంబంధించి అర్జీదారులకు అక్నాలెడ్జ్మెంట్ అందజేయాలన్నారు.మండల స్థాయిలో తహాశీల్దార్ కార్యాలయాలలో సరైన మౌలిక సదుపాయాలు లేని వివరాలను సేకరించి పంపించాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.జగనన్నకు చెబుదాం, ప్రజాప్రతినిధులు ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు పత్రికల్లో వచ్చే ప్రతికూల అంశాలకు సంబంధించి రిజాయిండర్/యాక్షన్ టేకెన్ రిపోర్ట్ త్వరితగతిన అందజేయాలని అన్ని మండల తహాశీల్దార్లను ఆదేశించారు.ఆదోని, కర్నూలు నందు జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఏర్పాటుకు గాను 15 సెంట్ల అనువైన స్థలాన్ని గుర్తించాలన్నారు. అదే విధంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ మండల స్థాయిలో తహాశీల్దార్లు ప్రతి మంగళవారం సమీక్ష సమావేశాలు నిర్వహించుకొని స్పందన, తదితర అంశాలపై సమీక్షలు నిర్వహించుకొని సదరు సమావేశాల మినిట్స్ ను జిల్లా కేంద్రానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, అన్ని మండల తహాశీల్దార్లను ఆదేశించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్న లక్ష్మి, డిపిఓ నాగరాజు నాయుడు, సర్వే ఏడి మణికన్నన్, విజయ సారథి, డిఎల్పిఓ

## కెటీఆర్, హరీశ్‌రావుతో సిఎం కీలక సమావేశం

హైదరాబాద్: ప్రగతి భవన్ లో మంత్రులు కెటిఆర్, హరీశ్ రావుతో ముఖ్యమంత్రి కెసిఆర్ గురువారం కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల ప్రచారం చర్చించనున్నారు. ఈ నెల 15న మ్యానిఫెస్టోను భారత రాష్ట్ర సమితి వెల్లడించనుంది. ఇవాళ పెండింగ్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే చాన్స్ కూడా ఉంది. ఎన్నికలకు ముందే పార్టీలోని అసంతృప్త నేతలను బుజ్జగించడం, మేనిఫెస్టోపై తుది కసరత్తు, పెండింగ్ నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించడంపై కెసిఆర్ వారితో సమాలోచనలు జరపనున్నారు.ఎలక్షన్స్ ఇన్చార్జ్ లుగా ఎవరిని ఎక్కడ నియమించాలనే అంశంపైనా చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రాష్ట్రంలో నేతలు హడావిడి పెరిగింది. ఇప్పటికే ఎన్నికల ప్రచారాలు జోరందుకున్నాయి. అభివృద్ధికి ఓటేయ్యలంటూ బిఆర్ఎస్ నేతలు ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమకు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నాయి.



# 2024 ఎన్నికల్లో మోడీ ఓటమి ఖాయం: శివసేన



ముంబై: వచ్చే ఏడాదిలో జరిగే లోక్‌సభ ఎన్నికల తర్వాత నరేంద్ర మోడీ మళ్లీ ప్రధాన మంత్రి పదవిని చేపట్టబోరని శివసేన(ఉద్ధవ్ థాక్రే వర్గం) నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ జోస్యం చెప్పారు. గురువారం నాడిక్కడ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 లోక్‌సభ ఎన్నికల కోసమే ప్రత్యేకంగా ప్రతిపక్ష ఇండియా కూటమి ఏర్పడిందని, 2024 లోసభ ఎన్నికలకు సంబంధించి వివిధ పక్షాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు.2024 ఎన్నికలలో బిజెపి గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రసక్తే లేదని ఆయన ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ 2024 ఎన్నికల తర్వాత మరోసారి ఆ పదవిని చేపట్టబోరని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడే ప్రసక్తి లేదని రౌత్ ధీమా వ్యక్తం చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పెద్ద పార్టీ అని, ఎవరిని కలుపుకుని ముందుకు పోవాలో, ఎవరిని కలుపుకోవద్దో కాంగ్రెస్ పార్టీయే నిర్ణయిస్తుందని ఆయన అన్నారు.ఇదిలా ఉండగా సీట్ల పంపకాలకు సంబంధించి ఇండియా కూటమిలో చర్చలు జరుగుతున్నాయని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి) వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలె బుధవారం తెలిపారు.

# సంపాదకీయం

శుక్రవారం 13-10-2023

## ఐదు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలే కీలకం

వచ్చే నెలలో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీల గెలుపోటములను శాసిస్తూ ప్రభుత్వాలను నిర్ణయించే అంశాలు చాలానే ఉంటాయి.త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాల్లో దళితులు, గిరిజనులు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో కీలకంగా మారారని అర్థమవుతోంది. అందుకే ఈ వర్గాల ఓట్ల కోసం భారతీయ జనతా పార్టీ (బీజేపీ), కాంగ్రెస్‌తో పాటు ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు సైతం ఈ దళిత, గిరిజనుల ఓట్ల వేటలో పరుగులు తీస్తున్నాయి. 2018లో దళిత, గిరిజనుల విశ్వాసాన్ని పొందలేకపోవడం వల్లనే బీజేపీ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ, మిజోరాం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఐదు రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ) కు చెందిన ఓటర్లు అధికార పీఠాన్ని అప్పగించడంలో కీలకంగా మారనున్నారు.రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణతో సహా ఐదు రాష్ట్రాల్లో మొత్తం 669 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి, వీటిలో 250 సీట్లు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వు చేసి ఉన్నాయి. అంటే మొత్తం సీట్లలో వీరి వారా 37.36 శాతం. ఐదేళ్ల క్రితం మధ్యప్రదేశ్, ఛత్తీసగఢ్, రాజస్థాన్‌లలో మూడింట రెండొంతుల ఎస్సీ-ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాల్లో విజయ పతాకాన్ని ఎగురవేసి అధికారాన్ని నిలబెట్టుకోవాలన్న బీజేపీ ఆశలపై కాంగ్రెస్ నీళ్లు చల్లింది. ఓటర్లను ఆకట్టుకునే హామీలు, మేనిఫెస్టోతో పాటు సిట్టింగ్ ప్రభుత్వాలపై ఉండే సానుకూలత లేదా వ్యతిరేకత సహా ఎన్నో అంశాలు ప్రభావితం చేస్తుంటాయి. వాటిలో కులాలు, మతాలు, వర్గాల పేరుతో ఓటుబ్యాంకుగా ఏర్పడే సమూహాలు కూడా కీలకమే అదే విధంగా తెలంగాణలో నాటి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్), మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) దళిత, గిరిజన సీట్లలో మెజారిటీ స్థానాలు గెలుచుకుని సత్తా చాటాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మాయాజాలం ఈ రిజర్వుడు స్థానాల్లో దాగి ఉండడానికి ఇంతకంటే ప్రత్యక్ష ఉదాహరణ మరొకటి లేదు.దళిత, గిరిజన ఓటర్ల మనసు గెలవకుండా తెలంగాణలో అధికారం చేపట్టడం అసాధ్యం. ఎందుకంటే 18 శాతం ఎస్సీ, 12 శాతం ఎస్టీ ఓటర్లు రాష్ట్రంలో ఉన్నారు. రాష్ట్రంలోని ఓటర్లలో దాదాపు 30 శాతం మంది ఈ రెండు వర్గాలకు చెందినవారే. ఈ కారణంగా తెలంగాణలోని మొత్తం 119 అసెంబ్లీ స్థానాల్లో 31 సీట్లు రిజర్వ్ స్థానాలుగా ఉన్నాయి. వాటిలో 12 సీట్లు ఎస్టీకి, 19 సీట్లు ఎస్సీకి రిజర్వ్ అయ్యాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక రిజర్వ్‌డ్ స్థానాలను కైవసం చేసుకోవడంలో కేసీఆర్ పార్టీ విజయం సాధించింది. దళిత ముఖ్యమంత్రి, దళితులకు 3 ఎకరాల వ్యవసాయ భూమి, దళిత బంధు వంటి పథకాలను కేసీఆర్ తీసుకొచ్చి వారిని ఎప్పుడూ తమవైపే ఉండేలా చూసుకుంటున్నారు. గిరిజనుల కోసం కోసం కొన్ని పథకాలను ప్రకటించారు. అయితే పథకాలు ప్రకటించిన స్థాయిలో అమలుకావడం లేదన్న విమర్శలున్నాయి. ఈ పరిస్థితుల్లో దళిత, గిరిజనులను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్‌తో పాటు బీజేపీ కూడా అనేకరకాలుగా ప్రయత్నాలు చేస్తోంది. మిజోరం రాజకీయాలు గిరిజన సంఘాల చేతుల్లో ఉన్నాయి. ఎందుకంటే ఈ రాష్ట్రం మొత్తం ఎత్తైన పర్వతాల మధ్య కొలువై ఉంది. రాష్ట్రంలోని మొత్తం 40 సీట్లలో 39 సీట్లు ఎస్టీ కమ్యూనిటీకి, ఒక సీటు జనరల్ కేటగిరీకి రిజర్వ్ అయింది. మిజోరాంలో ఎస్సీ వర్గానికి ఒక్క సీటు కూడా లేదు. 2018 ఎన్నికలలో మిజో నేషనల్ ఫ్రంట్ ప్రజలను ఆకట్టుకోగల్గింది. కానీ కానీ ఈసారి సవాళ్లను ఎదుర్కొంటోంది.రాజస్థాన్ రాజకీయాల్లో దళిత, గిరిజన ఓటర్లు చాలా నిర్ణయాత్మకంగా ఉన్నారు. 17 శాతం దళితులు, 13 శాతం గిరిజన ఓటర్లు ఉన్నందున రాష్ట్రంలో అధికారాన్ని ఈ రెండు వర్గాల ఓటర్లే నిర్ణయిస్తారు. రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ సీట్లలో దాదాపు 30 శాతం అంటే 59 సీట్లు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వు చేయగా.. అందులో 34 సీట్లు ఎస్సీలకు, 25 సీట్లు ఎస్టీలకు కేటాయించారు. 2013 ఎన్నికల్లో 45 రిజర్వ్‌డ్ స్థానాలు గెలుచుకుని రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న బీజేపీ 2018లో 21కి పడిపోయింది. బీజేపీ 11 ఎస్టీ, 10 ఎస్సీ స్థానాల్లో విజయం సాధించింది. 2013లో కాంగ్రెస్ 7 రిజర్వ్‌డ్ స్థానాలను మాత్రమే గెలుచుకుంది. 2018 నాటికి కాంగ్రెస్ బలం 34 సీట్లకు (21 ఎస్టీ, 13 ఎస్సీ) పెరిగింది. ఫలితంగా విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ఈ గణాంకాలే రాజస్థాన్‌లో ఎస్సీ-ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లలో అధికార మాయాజాలం ఎలా దాగి ఉందో స్పష్టంగా చెబుతున్నాయి. అందుకే ఈ స్థానాల్లో గెలుపు కోసం బీజేపీ, కాంగ్రెస్ లు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లోని దళిత, గిరిజన ఓటర్లకు ఏ పార్టీనైనా ఆట కట్టించగల శక్తి ఉంది. ఈ రాష్ట్రంలో 16 శాతం ఎస్సీ, 21 శాతం ఎస్టీ ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలోని మొత్తం 230 అసెంబ్లీ స్థానాల్లో 82 సీట్లు ఎస్సీ-ఎస్టీలకు రిజర్వు కాగా, అందులో 47 సీట్లు ఎస్టీకి, 35 సీట్లు ఎస్సీలకు కేటాయించారు. 2013 ఎన్నికల్లో 82 రిజర్వ్‌డ్ స్థానాల్లో 53 గెలుచుకోవడంలో బీజేపీ విజయం సాధించగా, 2018లో 25 సీట్లకు పరిమితమై ఓటమిపాలైంది. 2013లో 12 రిజర్వ్‌డ్ స్థానాల్లో మాత్రమే కాంగ్రెస్ గెలుపొందగా, 2018 ఎన్నికల్లో 40 సీట్లకు చేరుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో విజయం సాధించింది. అందుకే ఎస్సీ, ఎస్టీ వర్గాల ఓట్లను రాబట్టేందుకు బీజేపీ, కాంగ్రెస్ లు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి.ఛత్తీస్‌గఢ్ రాజకీయాలు గిరిజన, దళిత సంఘాల చుట్టూ కేంద్రీకృతమై ఉన్నాయి. రాష్ట్రంలో 34 శాతం గిరిజన ఓటర్లు ఉండగా వారికి 29 సీట్లు రిజర్వ్ అయ్యాయి. దళితులు 11 శాతానికి చేరువలో ఉండగా వారికి 10 సీట్లు రిజర్వ్ అయ్యాయి.

## శ్రీశైలంలో ఈనెల 15 నుండి 24 వరకు దసరా మహోత్సవములు.

**- పలువురు వీఐపీ అధికారులకు ఆహ్వాన పత్రిక అందజేసిన సహాయ కార్యనిర్వహణాధికారి.**



శ్రీశైలం అక్టోబర్ 12 విభారె న్యూస్. ఈనెల 15వ తేదీ నుండి 24 వ తేది వరకు శ్రీశైల మల్లన్న ఆలయంలో దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయ కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ఆదేశాల మేరకు సహాయ కార్యనిర్వహణాధికారి ఐ ఎన్ వి మోహన్, తదితరులు గురువారం రోజు పలువురు వీఐపీలకు ఆహ్వాన పత్రికను అందజేశారు.జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.సృజన, జిల్లా న్యాయమూర్తి ఎన్. శ్రీనివాస రావు,కర్నూలు రేంజ్ డి ఐజి ఎస్. సెంథిల్ కుమార్,కర్నూలు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి. కృష్ణకాంత్, ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి తేజసాయి, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు వార్లను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు,ప్రసాదాలను అందజేయడం జరిగింది.

## రోడ్లపై గోవులను వదలరాదు

**డిఎస్పి మహేశ్వర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 12 :-నంద్యాల పట్టణ పరిధిలో వివిధ కూడళ్లలోరోడ్లపై ఆవులను (గోవులను) వదలరాదని నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి, డిఎస్పి మహేశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఆవుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేశ్వర్ రెడ్డి, కమిషనర్ రవిచంద్రరెడ్డిలు మాట్లాడుతూ పట్టణంలోని వివిధ ప్రధాన కూడళ్లలో, రోడ్లపై విచ్చలవిడిగా ఆవులను వదిలి వేయడం వల్ల కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, అలాగే స్పందనలో వచ్చిన ఫిర్యాదుల దృష్ట్యా ఆవులను తమ ఇళ్ల వద్దనే సంరక్షించుకోవాలని వారు యజమానులకు తెలిపారు. ఆదివారంలోపు ఆవులు రోడ్లపై ఉండరాదని, ఒకవేళ అలా కనిపిస్తే వెంటనే గోశాలకు తరలిస్తామని వారు పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా యజమానులు తప్పక తమ ఆవులను ఇళ్ల వద్దనే సంరక్షించుకోవాలన్నారు. ఈ సమావేశంలో శానిటరీ సూపర్వైజర్ లక్ష్మీనారాయణ, ఆవుల యజమానులు పాల్గొన్నారు.

## రోడ్డు వేయడం కోసం 74 కుటుంబాలను రోడ్డున వేయకండి...

### రోడ్డు పేరుతో గ్రావెల్ స్కాం...

కాంట్రాక్టుల కోసమే బైపాస్ రోడ్డు.. టిడిపి నాయకులు సుబ్బారెడ్డి నాగేశ్వరావు యాదవ్...విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 12 ప్యాపిలి మండలం, బురుగుల గ్రామంలో బైపాస్ రోడ్డు కట్టింగ్ లో కోల్పోయే వారికి నష్టపరిహారం ఇచ్చిన తరువాత నే పనులు మొదలు పెట్టాలని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. గురువారం డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి , రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, టిడిపి నాయకులతో కలసి బురుగుల గ్రామంలో రోడ్డు కట్టింగ్ అయ్యే ప్రాంతాన్ని సందర్శించి గ్రామంలో రోడ్డు పై బైటాయించి నిరసన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బైపాస్ రోడ్డు రాచర్ల గ్రామం నుండి బురుగుల గ్రామం మీదుగా వేస్తున్నా బైపాస్ రోడ్డు ప్రజలకు ఇబ్బంది కాకుండా బైపాస్ రోడ్డు గ్రామం బయట వెళ్ళే విధంగా వేయాలని అన్నారు. తప్పని సరిగా బురుగుల గ్రామం ఉరిలోనుండే వెయవలసి వస్తే 74 ఇళ్ళు కోల్పోతారని , ఆ 74 కుటుంబాలు రోడ్డున పడకుండా తప్పని సరిగా వారికి నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే పనులు మొదలు పెట్టాలని తెలుగుదేశంపార్టీ





తరుపున మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ బైపాస్ రోడ్డు కేవలం కాంట్రాక్టర్లకు ,బెన్ఫీషర్ల ఆదాయాల కోసమే తప్పా ప్రజల కొరకు కాదనీ , అవసరమైన చోట వేయకుండా అనవసరమైన చోట వేస్తున్నారని ఆయన అన్నారు. రోడ్డు పేరుతో గ్రావెల్ స్కామ్ చేస్తున్నారు 100 మీటర్ల లోపు ఉన్న గ్రావెల్ తెస్తూ 14 కిలోమీటర్ల పై ఉన్న గ్రావెల్ తెస్తున్నామని అధికారులు అంటున్నారు ఈ గ్రావెల్ స్కాం ను కుడా బయటపెడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ నాయకులు హేమంత్ రెడ్డి, వెంకటరాముడు, గంగరాజు యాదవ్, సూర్యప్రకాష్ రెడ్డి, ఓబులరాజు తదితరులు అలాగే నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి రాంమోహన్ యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లె సుదర్శన్, క్రిష్ణయ్య, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్,రమేశ్వరెడ్డి,కౌలుపల్లె శివారెడ్డి, మండలం తెలుగుయువత అధ్యక్షులు కోదండరామయ్య, నియోజకవర్గ టిడిపి ఐటిడిపి ఉపాధ్యక్షులు సురేంద్ర చౌదరి, శ్రీరాములు,లాల్ రెడ్డి,క్రిష్ణారెడ్డి, శ్రీరాములు, కాంతారావు, ఐటిడిపి వినయ్ చౌదరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేంకటేష్ చౌదరి,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే దీక్షలు...

విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 12 నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కి నిరసనగా బాబు తో “మేము సైతం” అంటూ డోన్ లో 30వ రోజు డోన్ మండలం, గోసానిపల్లె , చింతలపేట గ్రామ టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్షలుచేపట్టారు. ఈ కార్యక్రమం డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన...డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ సంఘీభావం తెలుపి సాయంత్రం 5గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. దీక్ష లో కూర్చున్నా వారు: డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, నారాయణ, నారాయణ, ధనుంజయ, రాజు, సుంకన్న, ఓబులేసు ,కిట్టు, శ్రీరాములు, నారాయణ,





శివకుమార్, శివ మల్లయ్య, శివప్రసాద్,వేణు , దివాకర్, నారాయణ, సురేష్, రామకృష్ణ, కిట్టు, మధు, కిటన్న, మధు, రంగస్వామి, మనోహర్,సంఘీభావం తెలిపిన వారు: మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర , డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కొలాయిలకు త్రాగు నీరు సరఫరా చేయాలి





మంత్రాలయం, అక్టోబర్,12, (విభరే న్యూస్ ):మండలంలోని కల్లుదేవకుంట గ్రామంలోని కొళాయిలకు మురికి నీరు సరఫరా అవుతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని గ్రామస్థులు గురువారం వాపోయారు. రక్షిత మంచినీరు సరఫరా చేయాల్సిన గ్రామ పంచాయతీ మురికి నీటిని సరఫరా చేస్తుందని, దీంతో గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొళాయిలకు రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కురువ వేణు, భీమేశ్వర్ రెడ్డి, కురువ భీమయ్య,ఎంపిడిఓ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## లారీ క్లీనర్ మృతి...

**సంతాపం వ్యక్తం చేసిన డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు.**

విబారే డోన్ న్యూస్ ప్రతినిధి :- అక్టోబర్ 12 ప్యాపిలి మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన లారీ క్లీనరు తెలుగు నాగరాజు (50) మృతి చెందాడు.ఆయన మృతికి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం,ఉపాధ్యక్షులు బి.లక్ష్మన్న సంతాపం వ్యక్తం చేశారు.గురువారం రామకృష్ణాపురం గ్రామంలో జరిగిన మృతుని అంత్యక్రియల్లో పాల్గొన్న వారు మృతుని భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతునికి భార్య,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారన్నారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిన్న ఉదయం పురుగుల మందు త్రాగాడని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారని చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిందన్నారు.కర్నూలులో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం భౌతిక కాయాన్ని స్వగ్రామం రామకృష్ణాపురం గ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించి నట్లు వారు తెలిపారు.డోన్,కనపకుంట,మాధవరం, బావిపల్లి తదితర గ్రామాల లారీ డ్రైవర్లు అంత్యక్రియులలో పాల్గొని నివాళులు అర్పించారు.



# పక్కా ప్లాన్ తో వర్కౌట్ చేసిన జగన్

విజయవాడ, అక్టోబరు 12, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లి నెల దాటిపోయింది. విజయవాడ ఏసీబీ కోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లు, ముందస్తు బెయిల్ దరఖాస్తులు, క్వాష్ పిటిషన్లపై విచారణ సాగుతూనే ఉంది. చంద్రబాబుకు ఇంత కష్టం ఎందుకు వచ్చిందనేది అసలు ప్రశ్న. నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్రలో అవినీతి ఆరోపణలు, కోర్టు వివాదాలు ఏవైనా సులువుగా అధిగమించిన చంద్రబాబు ఇప్పుడు అత్యంత కష్ట కాలంలో ఉన్నారు. ఆయన ఏ మాత్రం ఊహించని ముప్పును ఎదుర్కొంటున్నారు. అత్యంత సమర్ధులైన న్యాయ నిపుణులకు కూడా బాబును ప్రస్తుత కష్టాల నుంచి గట్టెక్కించడం ఓ పట్టాన కుదరడం లేదు.చంద్రబాబు వివాదాల్లో చిక్కుకోవడం, అవినీతి ఆరోపణల్ని ఎదుర్కోవడం కొత్తేమి కాదు. కాకపోతే ఏనాడు వాటిలో చిక్కుకుని విలవిలలాడాల్సిన పరిస్థితి బాబుకు ఎదురు కాలేదు. తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ?యతలు చేపట్టినప్పటి నుంచి దాదాపు 25ఏళ్ళకు పైగా ఏ వ్యవస్థ ఆయన జోలికి రాలేకపోయాయి.ఎన్ని ఆరోపణలు, విమర్శలు వచ్చినా వాటి నుంచి సునాయాసంగా బయట పడేవారు. ఎన్టీఆర్ నుంచి పార్టీని హస్తగతం చేసుకున్నప్పటి నుంచి నిన్నమొన్నటి లక్ష్మీపార్వతి అవినీతి ఆరోపణల కేసు వరకు ఎలాంటి వివాదం నుంచైనా చంద్రబాబు ఇట్టే బయటపడ్డారు.కోర్టు కేసులు,వివాదాలను ఏమాత్రం ఖాతరు చేయని చంద్రబాబు రూ.371కోట్ల రుపాయల స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నెల రోజులుగా జైల్లో ఉన్నారు. చంద్రబాబును నంధ్యాలలో సెప్టెంబర్ 9న అరెస్ట్ చేసినపుడు ఆ సాయంత్రానికి ఆయన బయట పడిపోతారని టీడీపీ అభిమానులు భావించారు. రోడ్డు మార్గంలో బాబును విజయవాడ తీసుకొచ్చేలోగా సమస్య పరిష్కారం అయిపోతుందనే భావనలో మెజార్టీ వర్గం ఉండిపోయింది. ఢిల్లీ నుంచి సిద్ధార్థ లుథ్రా వంటి న్యాయవాదిని ప్రత్యేక విమానంలో తీసుకొచ్చి, బాబును కోర్టులో హాజరు పరిచే సమయానికి సర్వ సన్నద్ధంగా ఉన్నారు.సిట్ కార్యాలయంలో విచారణ, ఏసీబీ కోర్టులో సుదీర్ఘ వాదనల తర్వాత చంద్రబాబుకు రిమాండ్ విధించింది. బాబు రాజమండ్రి జైల్లో అడుగు పెట్టి నేటితో నెల రోజులు పూర్తవుతోంది.



సెప్టెంబర్ 11రాత్రి 1.15కు జైల్లో అడుగుపెట్టారు. ఎంత కాలం జైల్లో ఉండాల్సి వస్తుందనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. ఈ కేసుల్లో ఎప్పుడు ఊరట దక్కుతుందనే దానిపై కూడా ఎవరికి అంతు చిక్కడం లేదు.చంద్రబాబును జైలుకు పంపడం వెనుక నాలుగున్నరేళ్ల స్కెచ్ ఉన్నట్టు స్పష్టమవుతోంది. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీడీపీ మీద పై చేయి సాధించడానికి జగన్మోహన్ రెడ్డి చేయని ప్రయత్నం లేదు. కోర్టుల్లో, శాసనసభలో ప్రతిపక్షం అడుగడుగున అడ్డు తగులుతుంటే అసహనానికి గురై ఏకంగా శాసన మండలిని కూడా రద్దు చేయాలని కూడా భావించారు.మండలితో ఎలాంటి ఉపయోగం లేదని దానిని రద్దు చేయాలని కూడా ఆలోచన చేశారు. అంతగా బాబు అండ్ కో జగన్‌ను చికాకు పెట్టింది. కోర్టు వివాదాలు, తీర్పులు, న్యాయస్థానాల్లో ఎదురైన అడ్డంకులు జగన్‌లో పంతం పెంచినట్టు చెబుతారు.జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితం తొలిదశలోనే జైలుకెళ్లి 16నెలలు జైల్లో ఉండటానికి టీడీపీ కూడా కారణం కావడంతో ఆ పార్టీ మీద బదులు తీర్చుకునేందుకు నిరంతరం అన్వేషించారు. చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో చేసిన తప్పుల్ని వెదికే ప్రయత్నాలు చేశారు. ఇందుకోసం మొదట్లో సిఐడి దర్యాప్తు చేసినా ఆ తర్వాత సిట్‌ను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో చంద్రబాబు చేసిన సవాళ్లు కూడా అధికారుల్లో చర్చకు దారి తీసినట్లు తెలుస్తోంది. తమను ఎవరు ఏమి చేయలేరంటూ పదేపదే చేసిన వ్యాఖ్యలు బాబు కొంప ముంచినట్టు తెలుస్తోంది. మొదట్లో ఈ వ్యాఖ్యల్ని చూసిచూడనట్టు వదిలేసినా, పదేపదే జైలుకెళ్లారంటూ జగన్‌ను విమర్శించడం, తనపై ఒక్క కేసు కూడా పెట్టలేకపోయారంటూ దర్యాప్తు సంస్థల్ని ఎద్దేవా చేయడం ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. చంద్రబాబు బలాబలాలను బేరీజు వేసిన అధికారుల బృందం ఆయన చుట్టూ జాగ్రత్తగా ఉచ్చు బిగించింది.2022లో డీజీపీ మార్పు తర్వాత బాబు చుట్టూ ఉచ్చు బిగుసుకోవడం మొదలైంది. డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ పిఎస్సార్ ఆంజనేయులు, సిట్ కు నేతృత్వం వహిస్తున్న కొల్లి రఘురామిరెడ్డిలు సమన్వయంతో వ్యవహరించినట్టు తెలుస్తోంది.2014-19 మధ్య జరిగిన అక్రమాలపై నాలుగేళ్ల క్రితమే దర్యాప్తు మొదలైనా వాటి వివరాలు ఎప్పటికప్పుడు బయటకు పొక్కుతున్నాయని ప్రభుత్వ పెద్దలు అనుమానించారు. ముఖ్యమైన కేసుల్లో ఆశించిన పురోగతి లేకపోవడం కూడా ఓ దశలో ప్రభుత్వ పెద్దల్ని అసహనానికి గురి చేసినట్లు తెలుస్తోంది. దీంతో దర్యాప్తు బృందాలను పూర్తిగా మార్చేశారు.ఆర్థిక నేరాల దర్యాప్తులో అనుభవం ఉన్న కొల్లి రఘురామిరెడ్డి దర్యాప్తు ప్రారంభించిన తర్వాత కేసుల తీరు మారిపోయింది. గతంలో ఎన్‌మార్ట్, క్వాంటమ్ వంటి మల్టీ లెవల్ మార్కెటింగ్ కేసుల్ని ఛేధించిన అనుభవం ఉండటంతో సొంత టీమ్‌తో స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్, అసైన్డ్ ల్యాండ్ పూలింగ్ వంటి వ్యవహారాలపై దర్యాప్తు ప్రారంభించారు.ఒక కేసులో అయితే బాబు సులువుగా జారిపోతారని భావించి ఓ పద్ధతి ప్రకారం కేసుల్ని పకడ్బందీగా నిర్మించుకుంటూ వచ్చినట్టు తెలుస్తోంది.మరోవైపు ఎన్నికలకు ఆర్నెల్ల ముందు చంద్రబాబును అరెస్ట్ చేస్తే తలెత్తే పరిణామాలను కూడా ఇంటెలిజెన్స్ పక్కాగా అంచనా వేసింది. టీడీపీలో ఉన్న పరిస్థితుల్ని అంచనా వేయడంతో పాటు బాబు అరెస్ట్ తర్వాత తలెత్తే పరిణామాలను కూడా ముందే చర్చించుకున్నారు.కేసుల్లో ఎలా పట్టువిడుపులతో వ్యవహరించాలనే దానిపై రాజకీయ వాతావరణాన్ని అంచనా వేస్తూ ముందుకు వెళుతున్నారు.

## రాయలసీమ నుంచే పవన్ పోటీ

తిరుపతి, అక్టోబరు 12, తిరుపతి, చిత్తూరు టార్గెట్‌గా జనసేన పావులు కదుపుతోంది. బలిజలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాపై జనసేన దృష్టి సారించింది. ఇక తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, శ్రీకాళహస్తి స్థానాలపై నాగబాబు సమాలోచనలు సైకిల్ పార్టీకి కూడా టెన్షన్ పుట్టిస్తోంది. ఎందుకంటే గతంలో మెగాస్టార్ చిరంజీవి రాజకీయ ప్రస్థానం పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి నుంచే ప్రారంభమైంది. తిరుపతిలో ప్రజారాజ్యం ఆవిర్భావ సభ పెట్టడమే కాదు.. చిరంజీవి పోటీ చేసిన రెండు స్థానాల్లో ఒకటి తిరుపతి. చిరంజీవికి తిరుపతివాసులు బ్రహ్మరథం పట్టారు. తిరుపతి నుంచి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. దీంతో ఇప్పుడు చిరు తమ్ముడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఎమ్మెల్యేగా తిరుపతి నుంచి పోటీ చేయాలనే డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది.గత ఎన్నికల్లో భీమవరం, విశాఖ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన పవన్ కళ్యాణ్ రానున్న ఎన్నికల్లో తిరుపతి నుంచి బరిలోకి దిగితే విజయం ఖాయమని ఆ పార్టీ శ్రేణులు అంటున్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరుపై జనసేన కసరత్తు ప్రారంభించింది. రాబోయే ఎన్నికల్లో టీడీపీతో పొత్తుపై ఇప్పటికే క్లారిటీ ఇచ్చిన జనసేన.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీ బలం, పొత్తుతో పోటీ చేస్తే వ్యవహరించాల్సిన వ్యూహంపై చర్చిస్తోంది. ఈ మేరకు జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పార్టీ కేడర్‌తో సమీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.స్థానికంగా టీడీపీ కేడర్‌తో కలిసి పని చేయాలని నాగబాబు జన సైనికులకు సూచించారు. టీడీపీ నేతలను గౌరవించాలని కోరారు. పార్టీలో విభేదాలు, ఏకపక్ష నిర్ణయాలకు తావు లేదని కేడర్‌కు నాగబాబు స్పష్టం చేశారు. జిల్లాలో జనసేన బలాన్ని నాగబాబుకు వివరిస్తూనే టీడీపీతో పొత్తుంటే ఏయే స్థానాల్లో పోటీ చేయాలన్న దానిపైనా పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకొచ్చింది జనసేన కేడర్.ఇక బలిజ కులస్తులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపైనే నాగబాబు ఫోకస్ చేశారు. ఆయన సమీక్షల్లో కూడా వాటిపైనే చర్చ సాగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి చిత్తూరు, మదనపల్లి, శ్రీకాళహస్తి, నగరి నియోజకవర్గాలపై జనసేన ఫోకస్ పెట్టింది. తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో బలిజ సామాజిక వర్గం ఓట్లు గణనీయంగా ఉన్నాయి.నగరిలో మంత్రి రోజాను టార్గెట్ చేయాలని జనసేన కేడర్ ప్రయత్నిస్తోంది. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌పై ఘాటు విమర్శలు చేసే రోజాపై పోటీ చేసి తీరాలంటూ నాగబాబుపై కేడర్ ఒత్తిడి తెచ్చింది. ఇక నాగబాబు పర్యటన సైకిల్ నేతల్లో కూడా గుబులు పుట్టిస్తోంది. పొత్తులో భాగంగా తమ సీట్లలో జనసేన కర్చీఫ్ వేస్తుందేమోనని టీడీపీ నేతలు బెంబేలెత్తిపోతున్నారు.

## ఆటో బోల్తా? పలువురికి గాయాలు

ఒంగోలు ,ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం వెల్లుపల్లి గ్రామ సమీపంలో కుక్కను తప్పించబోయిన కూలీల ఆటో బోల్తా పడింది. ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి.మరో 10మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయ పడ్డ వారిని గిద్దలూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో ఆటోలో మొత్తం 20 మందికి పైగా కూలీలు ప్రయాణిస్తున్నారు.

## బాబు వచ్చిన తర్వాతే మ్యానిఫెస్టో...

విజయవాడ, అక్టోబరు 12, ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న లక్ష్యం పెట్టుకున్న చంద్రబాబు... ఏడాది ముందు నుంచే ప్రజల్లోకి వెళ్లారు. వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఇదేం ఖర్మ వంటి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా రాజమండ్రిలో టీడీపీ నిర్వహించిన మహానాడులో... మినీ మ్యానిఫెస్టో కూడా ప్రకటించారు చంద్రబాబు. మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు అనేక పథకాలు మినీ మేనిఫెస్టోలో పొందుపరిచారు. అంతేకాదు... ఇది ట్రైలర్ మాత్రమే అని... దసరాకు మహా మేనిఫెస్టో విడుదల చేస్తామని ప్రకటించారు. మేనిఫెస్టో రూపొందించేందుకు కమిటీలను కూడా నియమించారు చంద్రబాబు. అయితే, చంద్రబాబు అరెస్ట్‌తో టీడీపీ మేనిఫెస్టో విడుదల ఇప్పట్లో కష్టమని తెలుస్తోంది.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏపీ సీఐడీ అధికారులు చంద్రబాబును సెప్టెంబర్ 9న అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి చంద్రబాబు రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కేసు కొట్టేయాలంటూ చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్లను వర్కౌట్ కాలేదు. ఇక... బెయిల్ ఎప్పుడు వస్తుందో కూడా క్లారిటీ లేదు. స్కిల్ స్కామ్ తర్వాత... ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్ల అల్లర్ల కేసు చంద్రబాబును వెంటాడుతున్నాయి. ఈ రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు ప్రయత్నిస్తూనే ఉన్నారు. కోర్టుల్లో పిటిషన్లు వేస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితి ఎప్పటికి కొలిక్కి వస్తుందో చెప్పలేని పరిస్థితి. ఇక.. చంద్రబాబు అరెస్టుతో టీడీపీలో పార్టీ కార్యక్రమాలు కూడా ఆగిపోయాయి. ఈ పరిస్థితుల్లో దసరాకు టీడీపీ మేనిఫెస్టో విడుదల కష్టమనే చెప్పాలి.చంద్రబాబు అరెస్ట్ తర్వాత... టీడీపీ-జనసేన పొత్తు ఖరారైంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కలిసి పోటీచేస్తాయని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అంతేకాదు.. రెండు పార్టీలు కలిసి ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటిస్తామన్నారు. అయితే... అప్పటికే రెండు పార్టీలు వేరు వేరుగా కొన్ని హామీలను ప్రకటించేశారు. మరి ఆ హామీల సంగతేంటి..? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి మేనిఫెస్టోలో చంద్రబాబు, పవన్ ప్రకటించిన హామీలను కూడా చేరుస్తారా అన్నది చూడాలి. దీనిపై తీవ్ర కసరత్తు చేయాల్సి ఉంటుంది. చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో మేనిఫెస్టోపై కసరత్తు చేయడం కష్టమే అని టీడీపీ వర్గాలు చెప్తున్నాయి. దీంతో దసరాకు టీడీపీ మేనిఫెస్టో విడుదల అసాధ్యమని తెలుస్తోంది. దసరాకు కాకపోతే... మరెప్పుడు మేనిఫెస్టో వస్తుందని అన్నదానిపై కూడా టీడీపీ వర్గాల నుంచి స్పష్టత లేదు. చంద్రబాబు జైలు నుంచి బయటకు వస్తేనే మేనిఫెస్టోపై స్పష్టత వస్తుందని అంటున్నారు ఆ పార్టీ నేతలు. మినీ మేనిఫెస్టోలో మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులకు హామీలు ఇచ్చారు చంద్రబాబు. మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు మహాశక్తి పేరుతో పథకాన్ని తీసుకొచ్చారు. మహాశక్తి పథకం ద్వారా కుటుంబంలో 18ఏళ్లు నిండిన ఆడపడుచులకి స్త్రీనిధి కింద నెలకు 1500 రూపాయలను వారి బ్యాంక్ అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ‘తల్లికి వందనం’ పథకం ద్వారా ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి 15వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఇక దీపం పథకం కింద... ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తామని ప్రకటించారు చంద్రబాబు. అంతేకాదు.. టీడీపీ అధికారంలోకి రాగానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రిచ్ టూ పూర్ అనే పథకాన్ని కూడా మినీ మేనిఫెస్టోలో ప్రకటించారు చంద్రబాబు. ఈ పథకం ద్వారా ఐదేళ్లలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఇక..నిరుద్యోగులకు కూడా హామీలు ఇచ్చారు. ఏపీలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడంతోపాటు... యువగళం నిధి కింద నిరుద్యోగులకు నెలకు 2వేల 500 రూపాయల ఆర్థిక సాయం అందిస్తామన్నారు.

## దారి తప్పిన లెక్చరర్...

ఒంగోలు, అక్టోబరు 12, పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన స్థితిలో ఉండి వారినే ఉపాధ్యాయులు చెరబట్టిన ఘటనలు గతంలో ఎన్నో జరిగాయి. టీచర్లు, గవర్నమెంట్ టీచర్లు, ప్రిన్సిపాళ్లు బాలికలను లైంగికంగా వేధించిన ఘటనలు గతంలో వెలుగు చూశాయి. తాజాగా ఇప్పుడు కూడా పాఠాలు చెప్పి విద్యార్థుల్ని ఉద్ధరించాల్సిన ఓ ప్రైవేట్ లెక్చరర్ దారి తప్పి కామాంధుడిలా ప్రవర్తించాడు. తన వద్దకు పాఠాల కోసం వచ్చే విద్యార్థినిపై కన్నేసి ఆమెను చెరబట్టాడు. ఫోన్లో ఫోటోలు తీసి వాటితో బెదిరించి అదే పనిగా తన కోరికను తీర్చుకున్నాడు. కొన్నాళ్లకు ఆమె గర్భం దాల్చడంతో అసలు విషయం బయటికి వచ్చింది. బాలిక గర్భం దాల్చిందన్న విషయం తెలుసుకొన్న లెక్చరర్ ఆమెపై దాడికి కూడా పాల్పడ్డాడని స్థానికులు చెప్పారు.ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఈ ఘటనలో అక్టోబరు 10న వెలుగులోకి వచ్చింది. పోలీసులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మార్కాపురం టౌన్ చెందిన ఓ విద్యార్థిని 2022లో ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ చదవడానికి చేరింది. అదే కాలేజీలో యర్రగొండపాలెం మండలం పాలుట్ల గ్రామానికి చెందిన గోవింద్ నాయక్ అనే వ్యక్తి లెక్చరర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. అప్పటికే అతనికి పెళ్లై ఓ కొడుకు కూడా ఉన్నాడు. కాలేజీ నుంచి ఇంటి దగ్గర దిగబెడతానని చెప్పి ఆ బాలికను ఓ రోజు తన బైక్ పై ఎక్కించుకొని తీసుకెళ్లాడు. మార్కాపురం శివారులోకి తీసుకెళ్లి అక్కడ ఆమెను దింపి.. అసభ్యకర చిత్రాలను ఫోన్లో తీశాడు. అప్పటి నుంచి ఆమెను వేధింపులకు పాల్పడుతున్నాడు.ఈ సమస్య వల్ల బాలిక ఇంటర్ సెకండ్ ఇయర్ ను వేరే కాలేజీలో చదవడానికి వెళ్లిపోయింది. అయినా గోవింద్ నాయక్ ఆమెను వదలలేదు. తన ఫోన్లో బాలిక అసభ్య చిత్రాలు ఉండడంతో వాటికి వేరే వారికి షేర్ చేస్తానని చెప్పి అదే పనిగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే కొన్నాళ్లకు ఆ విద్యార్థిని గర్భం దాల్చింది. ఈ విషయం తెలిసిన నిందితుడైన లెక్చరర్ అబార్షన్ చేసుకోవాలని చెప్పాడు. దీంతో బాలిక అంగీకరించలేదు. దీనిపై ఇద్దరూ పోట్లాడుకొని అది కొట్టుకునే వరకూ వెళ్లింది. చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన ఆమెను డాక్టర్లు టెస్టులు చేసి .. ఆమె పొట్టపైన గాయాలు అయ్యాయని చెప్పారు. దీంతో విద్యార్థిని ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పారు. వెంటనే అబార్షన్ చేయాలని సూచించారు. అక్కడి నుంచి బాధితురాలు తనపై జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ప్రైవేటు లెక్చరర్ పై అత్యాచారం, పోక్సో చట్టంతో పాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు. బాలికను వైద్యపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు మార్కాపురం పోలీసులు వెల్లడించారు

## వైసీపీ మ్యానిఫెస్టోపై కసరత్తు

విజయవాడ, అక్టోబరు 12, మేనిఫెస్టోలో 99 శాతం హామీలను నెరవేర్చామని వైఎస్ఆర్‌సీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు కానీ ప్రధానమైన సీపీఎస్ రద్దు, మద్యనిషేధం, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఇలా చెప్పుకూంటూ పోతే.. ఓ పెద్ద చాంతాడంత లిస్ట్ కనిపిస్తోంది. గతంలో మద్యాన్ని స్టార్ హోటళ్లకు పరిమితం చేసిన తర్వాతనే ఓట్లు అడుగుతామని సీఎం జగన్ సహా మంత్రులు ప్రకటించారు. కానీ ఇప్పుడు మద్యనిషేధం మాటే లేదు. పైగా మద్యం ఆదాయాన్ని వచ్చే పాతికేళ్ల పాటు తాకట్టు పెట్టి బాండ్లు... ఇతర మార్గాల్లో అప్పులు తీసుకు వచ్చారు. సీపీఎస్ రద్దు చేస్తే అప్పులు దొరకవని బుగ్గన అసెంబ్లీలో చేతులెత్తేశారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ గురించి అసలు ఊసు లేదు. ఇలాంటి వాటిపై ప్రజల్లో వచ్చే ప్రశ్నలకు సమాధానాలివ్వడమే కొత్తగా ఇచ్చే మేనిఫెస్టోపై నమ్మకం కలిగించాల్సి ఉంది. ఎన్నికల సందర్భంగా వైసీపీ ఇచ్చిన మేనిఫెస్టోలో 90 శాతం హామీలు ఇంకా నెరవేర్చలేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. నవరత్నాలలో హైలెట్ చేసి చెప్పి ఒక్క రత్నమైనా పూర్తిగా అమలు చేయలేదని ప్రాచరం చేస్తున్నారు. మద్యపాన నిషేధం హామీని పూర్తిగా పక్కన పెట్టేశారని.. సీపీయస్ రద్దు అమలు చేయలేని...ఉద్యోగులను కూడా మోసం చేశారని అంటున్నారు. అమరావతిని మార్చేది లేదని ప్రకటించి .. మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారన ?గుర్తు చేస్తున్నారు. పోలవరం పూర్తి చేస్తామన్న మాట తప్పారని అంటున్నారు. ప్రత్యేక హోదా గాలికి వదిలేశారని.. మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్తిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామన్నార కానీ పట్టించుకోలేదంటున్నారు. జాబ్ క్యాలెండర్, ప్రకృతి వైపరీత్యాలకి 4వేల కోట్లు ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చలేదు. ఏటా డిఎస్సీ మాటలేదు.. కోల్డ్ స్టోరేజ్, పంటలకు గిట్టుబాటు ధర, జర్నలిస్టులకు ఇల్లు, వృద్ధాశ్రమం, ఇస్లామిక్ బ్యాంకులు, కొత్త పరిశ్రమలు ఇవన్నీ అమలు చేయలేదని టీడీపీ అంటోంది. అగ్రిగోల్డ్ బాధితులకు ఇస్తామని చెప్పినవి కూడా ఇవ్వలేదన్న విమర్శలు ఉన్నాయి. నిజానికి పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఆరు వందల వరకూ ఉంటాయని.. ఏవీ అమలు చేయలేదని అంటున్నరు. వచ్చే ఎన్నికల్లో ప్రకటించాల్సిన మేనిఫెస్టోపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి నివాసంలో



అత్యవసరంగా భేటీ అయ్యారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, వైవీ సుబ్బారెడ్డిలు ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నికలకు ఎలా సమాయత్తం కావాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో కొంత ఇబ్బందులు తలెత్తిన సందర్భంలో ఈసారి మేనిఫెస్టోను పకడ్బందీగా అమలు చేసేలా కార్యచరణ రూపొందించనున్నారు. గత ఎన్నికలకు ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉమారెడ్డి వెంకటేశ్వర్లు ఉన్నారు. ఈసారి కూడా ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయి. వైఎస్ఆర్‌సీపీ నేతలు తాము ఇచ్చిన హామీల్ని 99 శాతం అమలు చేశామని గట్టిగా ప్రచారం చేస్తున్నారు. ఎందుకంటే.. మాట తప్పం.. మడమ తిప్పం అనే ట్యాగ్ లైన్ తో గత ఎన్నికల్లో ప్రజల్ని గట్టిగా నమ్మించారు. అనేకవర్గాల్లో భరోసా కల్పించారు. ముఖ్యంగా ఉద్యోగులకు సీపీఎస్ రద్దు, యువకులకు జాబ్ క్యాలెండ్ అంశాలు బాగా ఆకర్షణీయంగా మారాయి. మహిళలకు మద్య నిషేధం హామీ ఓట్ల వర్షం కురిపించిందని చెబుతారు. అయితే ప్రధానమైన హామీల విషయంలో అనుకున్న విధంగా చేయకపోవడంతో.. విపక్షాలు ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంది. దీనికి కౌంటర్ ఇస్తూ. కొత్త మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన టాస్క్ ఇప్పుడు వైసీపీ ముఖ్య నేతలపై పడింది.

## కాక రేపుతున్న సూర్యుడు

విశాఖపట్టణం, అక్టోబరు 12, ఉమ్మడి విశాఖ జిల్లాలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు.. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి..ఏజెన్సీ లో ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతుంటే నగరంలో మాత్రం భానుడి ప్రతాపంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.. ఏజెన్సీలో చలి నుండి విముక్తి పొందేందుకు చలి మంటలు వేసుకుంటుంటే, నగరంలో మాత్రం భానుడి నుండి తప్పించుకునేందుకు ఏసీ లు, కూలర్లను ఆశ్రయిస్తున్నారు.. ఎండ వేడిమికి ఉక్కపోతకి,వేసవి తరహా వాతావరణం నెలకొనడంతో బయటకు వెళ్లేందుకు



జనం భయపడుతున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం. 3 గంటల వరకు పరిస్థితి తీవ్రంగా ఉంటోంది. ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు లేకుండా ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది.. వచ్చే వారం ఈశాన్య రుతుపవనాలు రాయలసీమలోకి ప్రవేశించవచ్చని వాతావరణ శాఖాధికారులు అంచనా వేశారు. దీని ప్రభావంతో ఆ ప్రాంతంతో పాటు కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది.గతేడాది అక్టోబర్ 29న ఈశాన్య రుతుపవనాలు తమిళనాడులోకి ప్రవేశించాయి. ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్ మరియు పరిసర ప్రాంతాలలో సముద్ర మట్టానికి 3.1 కి.మీ నుండి 4.5 కి.మీ ఎత్తులో తుఫాను సర్క్యులేషన్ ఉందని వాతావరణ కార్యాలయం తెలిపింది. దీని ప్రభావంతో రానున్న రెండు మూడు రోజుల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా, వేడి నుంచి ఉపశమనం పొందేందుకు విశాఖపట్నంలోని యారాడ బీచ్‌ల వద్దకు ప్రజలు చేరుకుంటున్నారు.

## జగన్మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన తారా రాజశేఖర్.



ఎమ్మిగనూరు అక్టోబర్ 12 విభారె న్యూస్.గురువారం రోజు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తనయుడు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా 21 వ వార్డు ఇంచార్జ్ తార రాజశేఖర్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ సయ్యద్ చాంద్, మహానందయ్య శెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. 21 వార్డు ఇన్చార్జ్ తారా రాజశేఖర్ సచివాలయం కన్వీనర్స్, సచివాలయం సయ్యద్ చాంద్,శివ,రాజేష్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నేడు మహానంది మండల తాసిల్దార్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం

### – స్పందన కార్యక్రమం ఇన్చార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 12 :-వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 13వ తేదీ మహానంది మండల కేంద్రంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహానంది మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## యర్రకోట జగనన్నకు జన్మదిన శుభకాంక్షలు తెలిపిన..ముగతి విరుపాక్షిరెడ్డి

యమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 12, విలేఖరిఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు గురువారం ఘనంగా ఎమ్మెల్యే తనయుడు నియోజకవర్గ వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు యర్రకోట జగన్మోహన్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నియోజకర్గ బీసీ సెల్ అధ్యక్షుడు,ముగతి గ్రామ సర్పంచ్ విరూపాక్షి రెడ్డి, నియోజకవర్గ వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు యర్రకోట జగన్మోహన్ రెడ్డికి పూలబోకేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు రాజకీయంగా ఉన్నతస్థాయి శిఖరాలు అందుకోవాలని, ఎల్లప్పుడూ ఆయురా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### బాబుతో నేను కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి



పెద్దకడబూరు అక్టోబరు 12 ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండలం గంగులపాడు గ్రామంలో బాబుతో నేను కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అన్నారు వారు పెద్దకడబూరు మండలం గంగుల పాడు గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ లీగల్ సెల్ అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఇంటింటికి తిరుగుతూ అక్రమ కేసులు గురించి ప్రజలకు తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో విఫలం అయ్యాడని ప్రజలు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పాలకుర్తి దివాకర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్ర మంలో రాఘవేంద్ర స్వామి, శివ, ఆర్ టి ఎస్ కన్వీనర్ దశరధి రాముడు, అంజి, తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న ఆలయం హుండీ లెక్కింపు.

శ్రీశైలం అక్టోబర్ 12 విభారె న్యూస్.గురువారం (12.10.2023) న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,17,50,290/- నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల ఆదాయాన్ని భక్తులు గత 28 రోజులలో (14.09.2023 నుండి 11.10.2023 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 187 గ్రాముల 300 మిల్లీగ్రాముల బంగారు,6 కేజీల 340 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 243- యుఎస్ఏ డాలర్లు 450 – ఆస్ట్రేలియా డాలర్లు, 40 కెనడా డాలర్లు. 15 – యూఏఈ దిర్హామ్స్, 6– సింగపూర్ డాలర్లు, 5 – యూరోప్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీలు లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండీల లెక్కింపులో కార్య నిర్వహణాధికారి పెద్దిరాజు,అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు



# జగనన్న లేఔట్ లో గృహప్రవేశాలు

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 12 :-జగనన్న లేఅవుట్ కాలనీల్లో నిరుపేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 44 వేల గృహాలు మంజూరు చేశామని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిరుపేదలందరికీ ఇళ్లు పథకం కింద ప్రతి పేదవాడికి గూడు కల్పించాలన్న ప్రధాన నేపథ్యంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 7.43 లక్షల ఇళ్లను పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజవర్గం, సామర్లకోటలో వైఎస్సార్ జగనన్న హౌసింగ్ కాలనీ లేఔట్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించే కార్యక్రమాన్ని నందికొట్కూరు పట్టణం పగిద్యాల రోడ్ లోని వైఎస్సార్ జగనన్న కాలనీ లేఔట్ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లైవ్ ద్వారా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందం రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, నందికొట్కూరు శాసనసభ్యులు తోగూర్ ఆర్థర్, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, నందికొట్కూర్ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ రబ్బాని, హౌసింగ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రమాదేవి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ అబ్దుల్ సుకూర్మియా, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రహత్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య తదితర అధికారులు పాల్గొని వీక్షించారు.గృహప్రవేశాలు ప్రారంభించిన అనంతరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 322 వైయస్ జగనన్న లేఔట్లు, సొంత స్థలాలు కలిగిన 44 వేల మందికి గృహాలు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు 31 వేల గృహాలు లబ్ధిదారులు పూర్తి చేసుకున్నారన్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీకి సంబంధించి వైయస్సార్ జగనన్న లేఔట్ లో 526 గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 209 గృహాలు పూర్తి చేసుకొన్న గృహాలకు గృహప్రవేశాలు ప్రారంభించామన్నారు. మిగిలిన గృహాలు వివిధ నిర్మాణ దశలలో ఉన్నాయని... ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ ద్వారా 6.28 కోట్ల రూపాయలను ఖర్చు చేశామన్నారు. అంతే కాకుండా మౌలిక సదుపాయాల సంబంధించి త్రాగునీటి సరఫరా కొరకు 67.5 లక్షలు, విద్యుద్దీకరణకు 80 లక్షలు, రహదారుల నిర్మాణానికి 25 లక్షలు, పైలాన్ కొరకు 50 వేల రూపాయలు, ఆర్చి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా నిత్యావసర వస్తువుల సరకులను కూడా ఇక్కడే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పారిశుధ్య చర్యలపై ఫోకస్ పెట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గతంలో ఏ విధంగా సంక్షేమ పథకాలు పొందుతున్నారో అదే రీతిలో ఈ కాలనీలో కూడా సంక్షేమ పథకాలు పొందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు..

# ప్రతి పేదవాడికి ఆరోగ్యాన్ని అందించడమే జగనన్న సురక్ష : ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 12 :- పట్టణంలో గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గులైన్, రైతు నగరం, క్రాంతి నగర్, బొమ్మల సత్రం ఊడుమలపురం, వెంకటేశ్వర పురం, సంబంధించి న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకమే జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగారూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగాఉపయోగపడుతుందని వివరించారు. పట్టణంలో మరియు గ్రామాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు.ఆరోగ్య సమస్యలు ఉన్న వారు స్పెషలిస్ట్ డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకుని వారి సూచనల ప్రకారం మందులు వాడుతూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. రాష్ట్రంలో ప్రతి పేద వానికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించి ఇంటికి వైద్యులు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన సూచనలు ఇస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన చికిత్సలు వైద్యం అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ మాబున్నిసా. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. వైస్ చైర్మన్లు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేరా మట్టి - మేరా దేశ్ జిల్లాలో బిజేపి నాయకులు.



కర్నూలు అక్టోబర్ 12 విభారె న్యూస్.భారత ప్రధాని నరేంద్రమోడీ బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటిపురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు కునిగిరినీలకంఠ ఆదేశాల మేరకు గురువారం బుధవారపేట మేరా మట్టి – మేరా దేశ్ కార్యక్రమం కలశంతో ఇంటింటికి తిరిగి మట్టి సేకరణ జిల్లా ప్రధాన కార్యదర్శి యోగానంద్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు మల్లేష్ నాయుడు ఉపేంద్రకుమార్ కోటియాదవ్ మోర్చాల అధ్యక్షులు పి శ్రీనివాసులు నూర్ వలిఖాన్ రమాకాంత్ మాలతి కశామ్మ సుధ మస్తాన్ బి ఉపాధ్యక్షులు భగత్ కుమార్ సూర్య రాఘవులు హరికృష్ణ షిండే సాయి సీనియర్ నాయకులు సందడి సుధాకర్ లక్ష్మీనారాయణ కర్నూల్ మండలాధ్యక్షులు బెస్త ఈరన్న బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పులగోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల14,15 వ తేదీ లలో సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్సై) మెయిన్స్ ఫైనల్ రాత పరీక్షలు.

కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 విభారె న్యూస్.కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్.రెండు రోజుల పాటు (అక్టోబర్ 14(శనివారం),అక్టోబర్ 15 (ఆదివారం) తేదిలలో కర్నూలు పట్టణ కేంద్రంలోని 14 పరీక్ష కేంద్రాలలో ఎస్ ఐ మెయిన్స్ ఫైనల్ రాత పరీక్షలు జరగనున్నాయని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్, జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ తెలిపారు.ఈ సంధర్బంగా గురువారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో ఒక సమావేశం నిర్వహించారు. 2 రోజుల పాటు జరిగే పరీక్షలలో నాలుగు పేపర్లు (2 పేపర్లు డిస్క్రిప్టివ్ టైప్ మరియు 2 పేపర్లు ఆబ్జెక్టివ్ టైప్) ఉంటాయి.అక్టోబర్ 14 వ తేది ఉదయం 10 నుండి మధ్యాహ్నం1 గంట వరకు (పేపర్–ఎ) ఉ మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు (పేపర్ ఎఎ) ఉంటుంది.అక్టోబర్ 15 వ తేది ఉదయం 10 నుండి మధ్యాహ్నం1 గంట వరకు (పేపర్–ఎఎఎ), మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు (పేపర్–ఎఎ) పరీక్ష జరగనుంది.ఎస్సై మెయిన్స్ పరీక్ష రాసే అభ్యర్దుల పరీక్ష కేంద్రాలు 14.1) సెంటర్ – ఏ సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల – సుంకేసుల రోడ్, – కర్నూలు .2) సెంటర్ – బి సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల – సుంకేసుల రోడ్, – కర్నూలు.3) సిస్టర్ స్టానిస్లాస్ మెమోరియల్ ఇంగ్లీష్ స్కూల్ – సుంకేసుల రోడ్ – కర్నూలు.4) మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్ ?(ఏ? క్యాంప్),కర్నూలు,5) కె.వి.ఆర్. ప్రభుత్వ కాలేజ్ ఫర్ ఉమెన్ – రైల్వే స్టేషన్ రోడ్,కర్నూలు, 6) ప్రభుత్వ జూనియర్ కళాశాల (టౌన్), కోట్ల సర్కిల్ – కర్నూలు 7) బృందావన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉ సైన్స్ ? పెద్ద టేకూరు ? కర్నూలు8) అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ? దూపాడు ? కర్నూలు. 9) డా. కెవి సుబ్బారెడ్డి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దూపాడు ? కర్నూలు. 10)రాయలసీమ యూనివర్సిటి కళాశాల ఆఫ్ ఇంజనీరింగ్ ? నంద్యాల రోడ్ – కర్నూలు. 11) సెంటర్ – ఏ జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ – నంద్యాల రోడ్ ? కర్నూలు.12) సెంటర్ బి .జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ – నంద్యాల రోడ్ ? కర్నూలు.13)జి. పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ ? నందికొట్కూర్ రోడ్ ? కర్నూలు. 14)రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ ? నందికోట్కూరు రోడ్ ? కర్నూలు.ఈ పై 14 పరీక్ష కేంద్రాలలో 8,521 మంది అభ్యర్థులు ఎస్సై మెయిన్స్ పరీక్ష కు హాజరువుతున్నారని తెలిపారు.దళారుల మోసపూరిత మాటలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని గాని చెప్పే వారి మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని ఎస్సై మెయిన్స్ ఫైనల్ రాత పరీక్ష రాసే అభ్యర్ధులకు కర్నూలు రేంజ్ డిఐజి,జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీసు నియామక ప్రక్రియ రాత పరీక్షలు డిఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతాయన్నారు.పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వదంతులు,పుకార్లు నమ్మవద్దన్నారు.పరీక్ష హాజరయ్యే అభ్యర్దులు హాల్ టికెట్,ఆధార్ వంటి గుర్తింపు కార్డు మాత్రమే తీసుకురావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచ్ లు తీసుకురాకుడదన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్దులు ముందురోజే ఎగ్జామ్ సెంటర్ల ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలన్నారు. ఏవరైనా పరీక్ష కేంద్రాలలో మాల్ ప్రాక్టిస్ వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్దులు తమ సెంటర్ల ను తెలుసుకునే విధంగా ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి,అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అభ్యర్దులకు తెలిపారు. దళారుల గురించి తెలిస్తే డయల్ 100 కు గాని, దగ్గర్లోని పోలీసు స్టేషన్ లోగాని సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి యస్. సెంథిల్ కుమార్ ఐపియస్,జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ తెలిపారు.సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఐపియస్,కర్నూలు జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అడిషనల్ రీజినల్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, ప్రొఫెసర్ జోహూర్, బయోమెట్రిక్,ఫింగర్ ప్రింట్ సిబ్బంది పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190